సమాచారం

దరఖాస్తుల ఆహ్వానం

మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 19 : దివ్యాంగ విద్యార్థులు నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్ ద్వారా ప్రీ మెట్రిక్ ఆండ్ పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల దరఖాస్తులు చేసుకోవాలని మహిళ శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ అధికారులు కోరారు. ఉపకార వేతనాల మంజూరు కోసం ఆన్‌లైన్ www.scholarships.gov.in లేదా www.depwd.gov.in ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రీ మెట్రిక్ ఆండ్ పోస్టు మెట్రిక్ ఉపకార వేతనాలకు ఆగస్టు 31వ తేదీగా ప్రకటించారు. ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలకు 9, 10వ తరగతి దివ్యాంగ విద్యార్థులకు, పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు 11 నుంచి 12వ తరగతులు చదివేందుకు సహాయం చేయడమే లక్ష్యమన్నారు.

21న జాబ్ మేళా

అమీర్‌పేట్, ఆగస్టు 19 : రంగారెడ్డి జిల్లా నేషనల్ కెరీర్ సర్వీస్, డాన్ బాస్కో దిశ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 21న ఎర్రగడ్డలోని డాన్ బాస్కో డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా జరగనుంది. దిశ డైరెక్టర్ ఫాదర్ జస్టిన్ ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. డాన్‌బాస్కో డిగ్రీ కళాశాలలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు జరిగే ఈ జాబ్ మేళాకు 10వ తరగతి నుంచి ఐటీఐ, ఏదైనా డిప్లొమా, ఇంజినీరింగ్ ఎంబీఏ, ఫార్మసీ, బీఎస్‌సి నర్సింగ్ చదివిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. వివరాలకు 9494092 219లో సంప్రదించాలని కోరారు.

వాన.. హైరానా

ఓ పక్క వర్షం, మరో పక్క భారీగా ట్రాఫిక్ జామ్‌తో నగర ప్రజలు ఉక్కిరి బిక్కిరయ్యారు. మధ్యాహ్నం కురిసిన భారీ వర్షంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోగా ప్రయాణికులు నరకయాతన అనుభవించారు. అల్వాల్ నుంచి జేబీఎస్ రావడానికి సుమారుగా మూడు గంటల సమయం పట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ జంక్షన్‌ల వద్ద ట్రాఫిక్ పోలీసుల జాడ కనిపించలేదని, ట్రాఫిక్‌ను చక్కదిద్దాల్సిన పోలీసులు జరిమానాల వసూళ్లకే పరిమితమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఫౌండేషన్ చైర్మన్ బైలూర్ యోగేశ్ ప్రభు

29న గీతా ఫౌండేషన్ వార్షికోత్సవం

రవీంద్రభారతి, ఆగస్టు 19: గీతా ఫౌండేషన్ 18వ వార్షికోత్సవాన్ని ఈ నెల 29న రవీంద్రభారతిలో నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ బైలూర్ యోగేశ్ ప్రభు తెలిపారు. ఈ మేరకు బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో బైలూర్ యోగేశ్ ప్రభు మాట్లాడుతూ పెద్దల్లో జ్ఞానం, పిల్లల్లో చైతన్యం తీసుకురావడమే ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఇందులో భాగంగానే విష్ణు సహస్రనామం పారాయణం, భగవద్గీత పారాయణం శ్లోకాలపై విద్యార్థులకు పోటీలు, భజన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, సీబీఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ, అర్చక సంఘాల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో బనారస్ స్వామీజీ, తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షుడు బడేసాబ్, రామకృష్ణ చంద్రమౌళి, మనహర్ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అజ్రాఫాతిమాకు డాక్టరేట్

అజ్రా ఫాతిమా

హిమాయత్‌నగర్, ఆగస్టు 19 : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం అజ్రా ఫాతిమా అనే విద్యార్థినికి పీహెచ్‌డీ ప్రకటించింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ హెడ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రవీంద్రనాథ్ సాలమన్ పర్యవేక్షణలో ఫాతిమా 'భారతదేశంలో వ్యక్తిగత ఈక్విటీ పెట్టుబడిదారుల పెట్టుబడి నిర్ణయం' అనే అంశంపై పరిశోధన చేసి థీసిస్ సమర్పించారు. ఈ సందర్భంగా ఆమెను సోమవారం విశ్వవిద్యాలయం అధికారులు అభినందించి సత్కరించారు.

జపాన్ కరాటే టోర్నమెంట్‌కు నగరం అతిథ్యం

శేరిలింగంపల్లి, ఆగస్టు 19: జపాన్ కరాటే ఇండియా 50 సంవత్సరాల వేడుకలతో పాటు ప్రతిష్టాత్మక ఇన్విటేషనల్ ఇంటర్నేషనల్ కరాటే టోర్నమెంట్ 2025ను నగరంలోని గచ్చిబౌలిలో నిర్వహించనున్నట్లు జేకేఏ ప్రతినిధులు తెలిపారు. సోమవారం గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్‌లోని షెర్టాన్ హోటల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ మేరకు వివరాలు వెల్లడించారు. జపాన్ కరాటే టకుయూ తనియామా షిహాన్, జపాన్ కరాటే ఇండియా చీఫ్, హెడ్ క్వార్టర్ ఇన్‌స్ట్రక్టర్ ఆనంద్ రత్న షిహాన్, చీఫ్ ఇన్‌స్ట్రక్టర్లు రాపోలు సుదర్శన్, దయానంద్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడారు. జనవరి 18 నుంచి 22 వరకు గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియంలో జరగనున్న ఈ టోర్నమెంట్‌లో 150కి పైగా దేశాలకు చెందిన దాదాపు 3000 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు.

క్రీడాకారులను ప్రోత్సహించాలి

పవర్ లిఫ్టర్ వైష్ణవి తలసాని ట్రస్ట్ ద్వారా రూ. 2 లక్షల ఆర్థిక సాయం

సిటీబ్యూరో, ఆగస్టు 19 (నమస్తే తెలంగాణ) : క్రీడాకారులకు చేయూతను అందించడం ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించాలని యువనేత తలసాని సాయి కిరణ్ యాదవ్ కోరారు. సోమవారం వెస్ట్ మారేడ్ పల్లిలోని తమ నివాసం వద్ద పవర్ లిఫ్టర్ వైష్ణవి మహేశ్‌కు తలసాని ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.2 లక్షలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అక్టోబర్ 4 నుంచి 13 వరకు దక్షిణాఫ్రికాలో జరిగే కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు వైష్ణవి మహేశ్ ఎంపికైంది. అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పై ఆమెకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తలసాని సాయి కిరణ్ యాదవ్ మాట్లాడుతూ అనేక మంది నైపుణ్యం కలిగిన క్రీడాకారులు ఉన్నప్పటికీ, వారికి సరైన ప్రోత్సాహం లభించకపోవడం వలన రాణించలేకపోతున్నారని అన్నారు. వైష్ణవి మహేశ్‌కు 4, 5 సంవత్సరాల నుంచి పవర్ లిఫ్టర్‌గా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో ప్రతిభ చాటే విధంగా ప్రోత్సహిస్తూ వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.

ప్రోత్సాహాన్ని మరువలేను: వైష్ణవి

పవర్ లిఫ్టింగ్‌లో తాను అంతర్జాతీయ స్థాయిలో రాణించే విధంగా తలసాని ట్రస్ట్, తలసాని సాయి కిరణ్ యాదవ్ అందించిన సాయం, ప్రోత్సాహాన్ని ఎన్నటికీ మరువలేనని వైష్ణవి మహేశ్ అన్నారు.

గ్రేటర్ చెన్నై కార్పొరేషన్ కమిషనర్ నేడు జీహెచ్‌ఎంసీ సందర్శన

సిటీబ్యూరో, ఆగస్టు 19 (నమస్తే తెలంగాణ) : గ్రేటర్ చెన్నై కార్పొరేషన్ కమిషనర్ బృందం మంగళవారం జీహెచ్‌ఎంసీని సందర్శించనున్నారు. చెన్నై కార్పొరేషన్ కమిషనర్ కుమార గురుబారన్ బృందం శ్మశాన వాటికలు, అర్బన్ క్లీనింగ్‌పై అధ్యయనం చేయడానికి గాను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు వస్తున్నట్లు అధికారులు తెలిపారు.

ఆత్మీయానురాగాలతో..

అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలు నగర వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. సోదరీమణులు అన్నదమ్ములకు రాఖీలు కట్టి ఆశీర్వాదం తీసుకున్నారు. ఒకరికొకరం రక్ష అంటూ ఆనందోత్సాహాలతో గడిపారు. కాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్‌కు పలువురు కార్పొరేటర్లు, మహిళలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు పద్మారావు, మర్రి రాజశేఖర్ రెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులకు సోదరీమణులు రాఖీలు కట్టి సందడి చేశారు.

తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్‌కు రాఖీ కడుతున్న కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ మహిళా నేత నివేదిత, బోర్డు మాజీ సభ్యురాలు నళిని, అనిత,తదితరులు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్‌కు రాఖీ కట్టిన వెంకటేశ్వరకాలనీ డివిజన్ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి

కేటీఆర్‌కు రాఖీ కడుతున్న వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య విజయ్, చిత్రంలో పలువురు మహిళా నేతలు

మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్‌కు రాఖీ కట్టి స్వీట్లు అందజేస్తున్న మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీతా రమేశ్

కేటీఆర్‌కు రాఖీ కడుతున్న వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగరావు, స్థానిక మహిళా నేతలు

కేటీఆర్‌కు రాఖీ కడుతున్న మాజీ ఎంపీపీ సిద్ధాల లావణ్య బీరప్ప, బీఆర్ఎస్ అధ్యక్షురాలు సునీత బాల్‌రాజ్, తదితరులు

మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి రాఖీ కడుతున్న సోదరీమణులు నాగమణి, కళావతి, ప్రమీల, తదితరులు

ఎమ్మెల్యే కేటీఆర్‌కు రాఖీ కడుతున్న ఐఎన్ సదన్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ స్వప్నాసుందర్ రెడ్డి

తన సోదరితో రాఖీ కట్టించుకుంటున్న మాజీ డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి రాఖీ కడుతున్న శాలినీ మహేందర్ రెడ్డి



ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి రాఖీ కడుతున్న నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు రాఖీ కడుతున్న కొంపల్లి మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్

జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డికి రాఖీ కడుతున్న బోరబండ మహిళా నేత హజీరా సుల్తానా